COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : విజయవాడ,
తేది : 04 ఆగష్టు, 2020.

**సున్నం రాజయ్య, షడ్రక్ లకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గం శ్రద్ధాంజలి**

**రాష్ట్రవ్యాపితంగా సంతాప దినాలకు పిలుపు**

**సంతాపం తెలిపిన సీతారాం ఏచూరి, ప్రకాష్‌కారత్, బృందాకారత్, బి.వి.రాఘవులు తదితరులు**

సిపిఐ(యం) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ సున్నం రాజయ్య, రాష్ట్ర కంట్రోలు కమిషన్ సభ్యుడు కామ్రేడ్ షడ్రక్‌ల ఆకస్మిక మృతికి పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ తీవ్ర సంతాపం ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. వీరి మరణంతో పార్టీ, ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం వాటిల్లింది. ఈ రోజు ఉదయం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యదర్శివర్గం వారి సేవలను కొనియాడింది.

సున్నం రాజయ్య గిరిజనుల అభ్యున్నతకు నిరంతరం పోరాడడమేగాదు బండారు చంద్రరావు, భీష్మారావు గార్లను హత్య చేసిన సందర్భాల్లోనూ, వెంకటరెడ్డి మరణం సందర్భంగానూ తీవ్ర నిర్బంధాన్ని సైతం ఎదురొడ్డి నిలిచారు. ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా రాజకీయంగా ఎన్నో ఒత్తిడులు వచ్చినా లొంగకుండా నిలిచిన యోధుడు రాజయ్య. 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికై ప్రజా నేతగా ప్రజలందరి మన్నలను పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగానూ, విభజన అనంతరం తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా పార్టీ ప్రజా ఉద్యమాల అభివృద్ధికి విశేష కృషి చేశాడు. ఈ ప్రజానేతకు కార్యదర్శివర్గ అత్యవసర సమావేశం జోహార్లర్పించింది.

షడ్రక్ కర్నూలు జిల్లా సిపిఐ(యం) కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా అనేక సంవత్సరాల పాటు ప్రజా ఉద్యమాల విస్తరణకు కృషి చేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యుడిగా ఉన్నారు. వీరికి రాష్ట్ర కార్యదర్శివర్గం ప్రగాడ సంతాపం తెలుపుతున్నది.

వీరిరువురి మరణం పట్ల నేటి నుండి వారం పాటు రాష్ట్రంలో సంతాప సభలు జరపాలని కార్యదర్శివర్గం పిలుపునిచ్చింది. ఆగస్టు 11న రాష్ట్ర కమిటీ ఆన్ లైను సంతాప సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది.

**ఆలిండియా నాయకుల సంతాపం :** పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, రామచంద్రన్ పిళ్ళై, బృందాకరత్, బి.వి.రాఘవులు విడి విడిగా సంతాపం తెలిపారు. అఖిలభారత కిసాన్ సభ నాయకులు విజూకృష్ణన్ అఖిలభారత గిరిజన రంగం నాయకులు జితిన్ చౌదరి సందేశాలు పంపారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, సిపిఐ(యంఎల్) నాయకులు గుర్రం విజయ్‌కుమార్, సిపిఐ(యంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు మరియు న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు సంతాపం ప్రకటించి జోహార్లర్పించారు.

**షడ్రక్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

ఈ రోజు హైదరాబాద్‌లో సిపిఐ(యం) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి.వి.రాఘవులు, కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్ వి.శ్రీనివాసరావులతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత కార్యదర్శి, తెలంగాణా సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ బి.వెంకట్‌లు షడ్రక్ మరణ వార్త తెలుసుకొని ఆస్పత్రికి వెళ్ళి ఆయన కుమారుడు డా॥ వినోద్ కుమార్‌ను పరామర్శించారు. ఇదే ఆసుపత్రిలో కోలుకుంటున్న షడ్రక్ భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మ గారి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియచేసి ధైర్యంగా ఉండాలని డా॥ వినోద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.

**వంగపండు ప్రసాదరావు మృతికి సంతాపం**

ప్రజా కళాకారుడు, కవి వంగపండు ప్రసాదరావు మృతి ఎడల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సంతాపం తెలియజేస్తున్నది. కళను, పాటను సాధనంగా చేసుకొని ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేసిన ప్రజా కళాకారుడు వంగపండుకు జోహార్లు.

(జె. ప్రభాకర్)
ఆఫీసు కార్యదర్శి